# రాస్ – ఆచార్య రంగా కృషి విజ్ఞాన కేంద్రము

## కరకంబాడి పోస్టు, రేణిగుంట మండలం – 517520

## చిత్తూరు జిల్లా

## ఆముదంపంట సాగు (ఒక ఎకరాకు)

**నేలలు: నీరు నిల్వ ఉండని ఇసుక, రేగడి మరియు ఒండ్రునేలలు**

| | | |
|---|---|---|
| 1 | నేలను వేసవిలో రెండు మూడుసార్లు దున్ని గుంటకతో చదును చేయాలి | |
| 2 | దుక్కిలో | పశువుల ఎరువు/కంపోస్టు – 2 టన్నులు |
| 3 | ఆఖరి దుక్కిలో | రకాలకైతే: యూరియా – 26 కిలోలు, సూపర్ ఫాస్ఫేటు – 100 కిలోలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ – 20 కిలోలు.<br>హైబ్రీడ్స్ (సంకర రకాలైతే): యూరియా – 35 కిలోలు, యూరియా – 26 కిలోలు, సూపర్ ఫాస్ఫేటు – 100 కిలోలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ – 20 కిలోలు.<br>**భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులను వాడితే మంచిది.** |
| 4 | రకాలు | కిరణ్(90–150 రోజులు), జ్యోతి (90–150 రోజులు), డి.సి.హెచ్ – 177 (90–180 రోజులు), జి.సి.హెచ్ – 4 (90–180 రోజులు) |
| 5 | విత్తన మోతాదు | |
| | అధిక దిగుబడినిచ్చే క్రాంతి, జ్వాల, జ్యోతి, హరిత మరియు కిరణ్ రకాలైతే | ఎకరాకు 2–2.4 కిలోల విత్తనం సరిపోతుంది. |
| | సంకరరకాలైన డి.సి.హెచ్ – 177, జి.సి.హెచ్ – 4 లైతే | 2 కిలోల విత్తనం సరిపోతుంది. |
| 6 | విత్తన శుద్ధి | విత్తడానికి 24 గంటల ముందు విత్తనశుద్ధి చేసుకోవాలి. కార్బండెజిమ్ (బావిస్టిన్) – 1 గ్రా. లేదా ట్రైకోడెర్మావిరిడి – 4 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తు కోవాలి. |
| 7 | విత్తే సమయం | ఖరీఫ్‌లో జూన్ 15 నుండి జూలై 31 వరకు, రబీలో సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు |
| 8 | విత్తు దూరం | సాళ్ళమధ్య 3 అడుగులు, సాళ్ళలో మొక్కలమధ్య 2 అడుగులు ఉండాలి. |
| 9 | రసాయనాలతో కలుపు నివారణ | పెండిమిథాలిన్ 1.35 లీ. లేదా అలాక్లోర్ 800 మి.లీ విత్తిన వెంటనే లేదా రెండవరోజున పిచికారి చేయడం ద్వారా కలుపును నివారించవచ్చు. |
| 10 | విత్తిన 15 రోజులకు | కుదురుకు ఒక్కో మొక్కనుంచి మిగిలిన మొక్కలను తీసివేయాలి. |
| 11 | విత్తిన 20 రోజులకు | చేతితో కలుపు తీసి తర్వాత 40 రోజులలోపు గుంటకను వరుసల మధ్య నడిపి మొక్కలమధ్య కలుపు నివారించాలి. |
| 12 | విత్తిన 30–35 రోజులకు | 13 కిలోల యూరియా వేయాలి |
| 13 | విత్తిన 60–65 రోజులకు | మరో 13 కిలోల యూరియా వేయాలి |
| 14 | పంటనాశించే పురుగులు మరియు తెగుళ్ళు | |
| | ఎర్రగొంగళి పురుగు, దాసరి/నామాల పురుగు, పొగాకు లద్దె పురుగు, కొమ్మ, కాండం తొలుచు పురుగులు ముఖ్యమైన పురుగులు.<br>ఎండు తెగులు, కాయకుళ్ళు/బూజు తెగులు ముఖ్యమైన తెగుళ్ళు. | |
| 15 | పంటకోత | |
| | గెలలో కనీసం సగం కాయలు ఎండినట్లు కన్పిస్తే వెంటనే కోయాలి. ఒక్కరోజు కుప్పవేసి, వెంటనే వెడల్పుగా చేసి ఎండబెట్టుకోవాలి. ఎక్కువ రోజులు కుప్పవేసిఉంటే గింజ నల్లగా మారి ధర బాగావస్తుంది. | |